ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 16-10.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. స్వాతంత్రం సముపార్జించి 2047 నాటికి వంద ఏళ్లు పూర్తి చేసుకుని దేశం వికసిత్ భారత్‌గా మారుతుంద ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా లో 13 వేల 430 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపనలు చేశారు.
2. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను ఈరోజు సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.
3. సమర్థవంతమైన నీటి వినియోగాన్ని ప్రోత్సహించడానికి , రైతుల ఆదాయాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పర్ డ్రాప్ మోర్ క్రాప్ PDMC పథకాన్ని ప్రవేశపెట్టింది.
4. మేడారంలోని సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన పనులను రోడ్లు, భవనాల శాఖకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది.

**PM-AP:**

ఆంధ్రప్రదేశ్, కర్నూల్ లో దాదాపు 13 వేల 430 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ... ఆంధ్రప్రదేశ్ - ప్రగతి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో , రాష్ట్రం అపూర్వమైన వృద్ధిని సాధిస్తోందని అన్నారు. మన దేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్యాన్ని జరుపుకునే 2047 నాటికి, వికసిత్ భారత్‌గా మారుతుందని ప్రధానమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

**బైట్ ... ప్రధానమంత్రి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు. అంతకుముందు, ప్రధానమంత్రి శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానంలో పూజలు చేశారు. అనంతరం, శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని కూడా మోదీ సందర్శించారు.

**NSD**

**SC:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ అంశం - హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈనెల 9న తెలంగాణ హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వుపై ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు విక్రమ్ నాథ్ , సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. వెనుకబడిన తరగతుల కోటా పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ల ను విచారించిన హైకోర్టు , నాలుగు వారాల్లోగా తన సమాధానం దాఖలు చేయాలని ఆదేశించింది. వెనుకబడిన తరగతులకు 42 శాతం కోటా కల్పిస్తే ఇది కోర్టు నిర్దేశించిన రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఉల్లంఘిస్తుందని పేర్కొంటూ గత నెల 26న హైకోర్టులో ప్రభుత్వ ఉత్తర్వును పిటిషనర్లు సవాలు చేశారు.

**DESK**

**గవర్నర్**

విద్య లక్ష్యం ఉద్యోగాలు సాధించడం మాత్రమే కాదని వ్యక్తిత్వం , విలువలు , జీవన నైపుణ్యాలను అభివృద్ధి చెయ్యడమేనని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. మహబూబ్ నగర్ లోని పాలమూరు విశ్వ విద్యాలయం స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొ ని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందనే మాటకు విశ్వవిద్యాలయాలే నిదర్శనమని అన్నారు.

Byte ... జిష్ణుదేవ్ వర్మ

**పిటిసి, మహబూబ్ నగర్**

**<u>జూపల్లి</u>**

ఉద్యోగ ఉపాధి కల్పనలో పర్యాటక రంగం ముందుందని, ఆ రంగాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగాల కల్పన జరగాలని ఆయన చెప్పారు. 'న్యూ ఎవెన్యూస్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ' అనే అంశంపై ఉస్మానియా విశ్వ విద్యాలయం, కామర్స్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల సెమినార్ ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యాటక శాఖ మంత్రితో సహా క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి , ఓయూ ఉప కులపతి హాజరయ్యారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ... రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంలో పర్యాటక రంగం ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు.

పిటిసి, హైదరాబాద్

**జీఎస్టీ 2.0 - సౌండ్ బైట్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 అమలు చేయడం ద్వారా తన కుటుంబానికి ఆర్థిక వెసులుబాటు కలుగుతోందని వనపర్తి జిల్లా వాసి రాజ్ కుమార్ ఆకాశవాణికి తెలిపారు.

**బైట్ : రాజ్ కుమార్**

**పిటిసి, వనపర్తి**

**SPCA**

సచివాలయంలో "తెలంగాణ స్టేట్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ (SPCA)" వెబ్ సైట్ లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , డీజీపీ శివధర్ రెడ్డి , హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీవీ ఆనంద్, CGG DG రవి గుప్తా,

ఇంటలిజెన్స్ ADG విజయ్ కుమార్, SPCA ఛైర్మన్, రిటైర్డ్ జస్టిస్ శివ శంకర్ రావు , తదితరులు పాల్గొన్నారు.

PN

<u>మంచిర్యాల</u>

లక్షేటిపేట ప్రభుత్వాసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని తెలంగాణ హెల్త్ కమీషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ చెప్పారు. ఈరోజు మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి , ఆసుపత్రిలో అందుతున్న సేవలను, రోగుల సౌకర్యాలను ఆయన పరిశీలించారు.

బైట్... డాక్టర్ అజయ్‌కుమార్, హెల్త్ కమీషనర్

**పిటిసి, మంచిర్యాల**

**PDMC SCHEME:**

సమర్థవంతమైన నీటి వినియోగాన్ని ప్రోత్సహించడానికి , రైతు ఆదాయాన్ని పెంచడానికి - కేంద్ర ప్రభుత్వం పర్ డ్రాప్ మోర్ క్రాప్ ( PDMC) అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పుడు స్థానిక అవసరాల కు అనుగణంగా గుంతల నిర్మాణం , నీటి సేకరణ వ్యవస్థలు వంటి సూక్ష్మ-స్థాయి నీటి నిర్వహణ కార్యకలాపాలను అమలు చేసుకోవచ్చని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**POST OFFICE:**

హైదరాబాద్ జనరల్ పోస్ట్ ఆఫీస్ ఈరోజు నుండి రాత్రి పూట కార్యకలాపాలను ప్రారంభించింది. రాత్రి 8 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు కార్యకలాపాలు జరుగుతాయి. ఈ కొత్త సౌకర్యంతో వినియోగదారులు పగలు , రాత్రి ఏ సమయంలోనైనా స్పీడ్ పోస్ట్ పత్రాలు , లేఖలను బుక్ చేసుకోవడానికి , పంపడానికి వీలు క లుగుతుంది. దీంతో అంతరాయం లేని పోస్టల్ సేవలు 24 గంటల పాటు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని పోస్టల్ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**PN**

**SUREKHA:**

మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన పనులను దేవాదాయ శాఖ నుండి రోడ్లు, భవనాల శాఖకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. జాతర పనులకు సంబంధించిన అన్ని పత్రాలను R&B విభాగానికి వెంటనే అప్పగించాలని కూడా దేవాదాయ శాఖను ప్రభుత్వం ఆదేశించింది. పనుల స్వభావం , నాణ్యతను నిర్ధారించడానికి సాంకేతిక పర్యవేక్షణ అవసరాన్ని , వాటిని సమయానికి పూర్తి చేయాల్సిన అవసరాన్ని పరిగణనలోకి తీసుకుని , ఆలయ అభివృద్ధికి, జాతర నిర్వహణకు సంబంధించిన ఇతర మౌలిక సదుపాయాల కు సంబంధించిన అన్ని పనులను R&B శాఖకు అప్పగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు.

**PN**

**BRS-HC:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నియోజకవర్గంలో నకిలీ ఓటర్లను భారీగా చేర్చారనే ఆరోపణలపై తమ విజ్ఞప్తులను పరిశీలించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరుతూ BRS అభ్యర్థి మాగంటి సునీత , ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఉప ఎన్నికలో ఓటమికి భయపడి కాంగ్రెస్ పార్టీ నకిలీ ఓటర్ల పేర్లను చేర్చిందని ఆరోపించారు. ఓటర్ల జాబితాను ధృవీకరించాలని CEO ఇప్పటికే DEOని ఆదేశించారని, ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని, పిటిషనర్లు తొందరప డి కోర్టును ఆశ్రయించారని ఎన్నికల కమిషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.

**DESK**